## దటీజ్ తెలంగాణ

తెలంగాణలో ఉచిత కరెంటు, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు, పంట మొత్తం కొనుగోలు, రైతు కుటుంబాల కోసం రైతుబీమా.

కేంద్రంలో రైతు కార్పొరేట్ చట్టాలు, నిరసన కార్యక్రమాలపై నిరంకుశత్వం, అణచివేత, వారు చనిపోయినా నిర్లక్ష్యం.

సంక్షేమం

గౌడ కులస్థుల వృత్తిని కాపాడుతూ.. కల్లు గీత కార్మికులకు ఆర్థిక సాంత్వన కల్పించాలన్న ఉద్దేశంతో తాటి చెట్లపై పన్నును రద్దు చేయడంతోపాటు అప్పటికే బకాయిపడ్డ రూ.6.38 కోట్లను సర్కారు రద్దు చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో కల్లుగీత కార్మికులు ఎటువంటి అప్పులు లేకుండా జీవనం సాగిస్తున్నారు.




తాటి చెట్లపై పన్ను రద్దు

ప్రారంభం
2014

## సోషల్ యాంగిల్



పీక్క తిన్నోళ్లు
లోప్క దాగినోళ్లు
లొల్లి రాజేసినోళ్లు
గల్లీ గల్లీ కరాబ్ జేసినోళ్లు
బల్మీటికి బాషింగం గట్టినోళ్లు
ఇడిపిచ్చేటప్పుడు ఇబ్బంది వెట్టినోళ్లు
ఎక్కిరించి ఏమార్చినోళ్లు
తెల్లగైతే ఓర్వనోళ్లు
లేని నిందలు మోపెటోళ్లు
ఎందుకు.. మనకెందుకు బై!



చేయికోటేస్తే..
రిమోట్ ఢిల్లీల
నాయకులు దిష్టిబొమ్మల్లా
స్విచ్చులు సీల్డ్ కవర్ల
ముచ్చట్లు ఇమానంల
పాలన పగ్గాలు గాల్లే
రాష్ట్రం అంగట్ల
ఇగ ఆలోసించు..
ఆగం గాకు.

■ సురేందర్ బండారు

## హైదరాబాద్

హైదరాబాద్ అభివృద్ధి సోషల్ మీడియాను షేక్ చేస్తున్నది. పదేండ్లలో మారిన నగర ఇమేజ్‌ను విశ్వవ్యాప్తంగా చాటి చెప్పేందుకు నెటిజన్లు ప్రతి రోజూ వందలాది ఫొటోలు, వీడియోలు పోస్టు చేస్తున్నారు. హ్యాష్‌ట్యాగ్.. హైదరాబాద్ అంటూ యూ ట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్), ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా వైరల్ చేస్తున్నారు.



హైదరాబాద్‌లోనే ఉన్నానా? లేదా న్యూయార్క్‌లోనా?
-సూపర్‌స్టార్ రజినీకాంత్

వావ్! ఐ లవ్ హైదరాబాద్. ఇక్కడ ఉన్నన్ని సౌకర్యాలు మరెక్కడా లేవు.
-ఓ నెటిజన్



# హ్యాష్‌ట్యాగ్.. హైదరాబాద్

- సోషల్ మీడియాలో ట్రెండింగ్ జోష్
- మహానగరాభివృద్ధికి నెటిజన్లు ఫిదా
- ఫొటోలు, వీడియోలు వైరల్
- రాష్ట్రంతో పాటు విదేశాల్లోనూ క్రేజ్

యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్), ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్... ఇలా సోషల్ మీడియా వేదిక ఏదైనా సరే ఒక్కటే చర్చ హైదరాబాద్. మహానగరంలో గత పదేండ్లలో జరిగిన అభివృద్ధి, మారిన నగర రూపురేఖల ఫొటోలు సోషల్‌మీడియాను ముంచెత్తుతున్నాయి. నగరాభివృద్ధికి ఫిదా అయిన నెటిజన్లు హైదరాబాద్ కేంద్రంగా జరిగిన అభివృద్ధిపై చర్చించుకుంటున్నారు. మెట్రో రైలు, సచివాలయం, కేబుల్ బ్రిడ్జి, ఫ్లై ఓవర్లు, ఐటీ కారిడార్, రహదారులు, పార్కుల ఫొటోలు, వీడియోలను పంచుకుంటున్నారు. ట్విట్టర్‌లో 'బ్రాండ్ హైదరాబాద్' హ్యాష్‌ట్యాగ్‌ను ట్రెండింగ్ చేస్తున్నారు.

'బ్రాండ్ హైదరాబాద్.. లవ్ యూ. నా నగరం, నా స్వస్థలం గురించి చెప్పుకొనేందుకు ఎప్పుడూ గర్వపడుతుంటాను. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో ప్రదేశాల్లో పర్యటించాను. మన దేశంలోని మూడు నగరాల్లో నివసించాను. ఆ అనుభవంతో చెబుతున్నాను. నివసించేందుకు అన్ని విధాల అనుకూలతలున్న నగరం హైదరాబాద్. ఇక్కడ ఉండటం గర్వకారణం' అంటూ ఓ నెటిజన్ పెట్టిన పోస్టు #BrandHyderabad హ్యాష్‌ట్యాగ్‌తో ట్విట్టర్‌ను షేక్ చేసింది. ఇలా ఒకరో ఇద్దరో కాదు.. వేలాది మంది హైదరాబాద్ అభివృద్ధిపై సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

### ట్విట్టర్‌లో వైరల్...

ఎక్కడికి వెళ్లినా.. ఎవరిని కదిపినా ఒక్కటే మాట. హైదరాబాద్‌ను డెవలప్ చేసినవారు కాకపోతే ఇంకెవరు అధికారంలోకి వస్తారు.. ఇంతకుమించి హైదరాబాద్‌ను ఎవరు అభివృద్ధి చేస్తారు. అందుకనుగుణంగా మారిపోయిన హైదరాబాద్ రూపురేఖలను నెటిజన్లు ప్రస్తావిస్తున్నారు. నానక్‌రాంగూడ, కోకాపేట, నార్సింగి, గోపన్‌పల్లి, తెల్లాపూర్, నల్లగండ్ల, మోకిల, శంకర్‌పల్లి, పటాన్‌చెరు, ముత్తంగి, కంది, సంగారెడ్డి తదితర ప్రాంతాలకు మహానగరం విస్తరిస్తున్నదంటూ నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో వెలిసిన హౌసింగ్ సొసైటీలు, కొత్తగా నిర్మాణంలో ఉన్న పలు ప్రాజెక్టులను ఉదహరిస్తున్నారు. ముఖ్యంగా దుర్గం చెరువుపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జి, ఐకియా నుంచి ప్రారంభమై గచ్చిబౌలి ఫ్లై ఓవర్ మీదుగా ఔటర్ రింగు రోడ్డుపైకి వెళ్లే మరో ఫ్లై ఓవర్, కొండాపూర్, బయోడైవర్సిటీ, షేక్‌పేట-రాయదుర్గం బ్రిడ్జిల ఫొటోలు ట్విట్టర్‌లో వైరల్‌గా మారాయి.

**మంత్రి కేటీఆర్ చొరవతోనే...**

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారంటూ పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్ అభివృద్ధిపై తెలంగాణ డిజిటల్ మీడియా వింగ్ రీల్స్ కాంటెస్ట్ నిర్వహించగా.. వందల మంది డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించిన వీడియోలను యూట్యూబ్‌లో పోస్టు చేశారు. 2050 నాటికి హైదరాబాద్‌ను టాప్-10 గ్లోబల్ నగరాల జాబితాలోకి చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుండటంతో రానున్న రోజుల్లో హైదరాబాద్ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు.





## ఇంటింటికీ శుద్ధ జలం

తెలంగాణ ఏర్పడ్డాక ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఊరూరా వాటర్ ట్యాంకులు నిర్మించి, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేసి, పైపులైన్లు వేసి గ్రామాలు, పట్టణాల్లోని ఇండ్లకు వేసవిలో సైతం శుద్ధనీటిని సరఫరా చేస్తున్నది ప్రభుత్వం.

| మిషన్ భగీరథ పరిధిలోకి వచ్చే నియోజకవర్గాలు | గ్రామాలు, ఆవాసాలు | గ్రామీణ జనాభా (2011) | గ్రామీణ కుటుంబాలు |
|---|---|---|---|
| 98 | 23,975 (ఓఆర్ఆర్ అవతల) | 205.70లక్షలు | 57.01లక్షలు |

మిషన్ భగీరథ ద్వారా.. తాగునీరు అందుతున్న ప్రభుత్వ పాఠశాలలు 22,845

అంగన్‌వాడీ సెంటర్లు 27,257

| | మిషన్ భగీరథకు ముందు ఉన్నవి | కొత్తవి | మొత్తం |
|---|---|---|---|
| ఇన్ టేక్ వెల్‌లు | 21 | 56 | 77 |
| వాటర్‌ట్రీట్‌మెంట్ ప్లాంట్లు | 54 | 69 | 123 |
| సర్వీసు రిజర్వాయర్లు ... | | | |
| ఓహెచ్‌బీఆర్‌లు | 591 | 307 | 898 |
| జీఎల్‌బీఆర్‌లు | 150 | 42 | 192 |
| సంపులు | 514 | 200 | 714 |
| పైపులైన్లు (కిలోమీటర్లు) | 0.25 లక్షలు | 1.25 లక్షలు | 1.50 లక్షలు |
| ఓహెచ్‌ఎస్ఆర్‌లు | 19,223 | 17,769 | 37,002 |

**మిషన్ భగీరథకు ముందు ... తరువాత**

| | 2014కు ముందు | మిషన్ భగీరథ తరువాత |
|---|---|---|
| వాటర్ ట్రీట్‌మెంట్-ప్లాంట్ సామర్థ్యం | 795ఎంఎల్‌డీ | 3,980ఎంఎల్‌డీ |
| పర్‌క్యాపిటా సప్లయ్ | 40 ఎల్‌పీసీడీ (లీటర్ పర్ క్యాపిటా డే) | 100 లీటర్లు గ్రామాల పరిధిలో రోజుకు<br>135 లీటర్లు పట్టణాల పరిధిలో<br>150 లీటర్లు కార్పొరేషన్ పరిధిలో |

**ప్రారంభం తేదీలు:**
మిషన్ భగీరథ శంకుస్థాపన
జూన్ 9, 2015
చౌటుప్పల్, యాదాద్రి జిల్లా .

**ప్రారంభ తేదీ:**
ఆగస్టు 7, 2016
కోమటిబండ, సిద్దిపేట జిల్లా .

**ఫ్లోరైడ్ ఆవాసాలు**
2014కు ముందు 1,174
తరువాత 0

**ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఉన్న ఇండ్లు**
2014కు ముందు 18 శాతం
తరువాత 100 శాతం

**నది జలాలను - అందించిన గ్రామాలు**
2014కు ముందు
4,035(40ఎల్‌పీసీడీ).
మిషన్ భగీరథ తరువాత
23,975(100ఎల్‌పీసీడీ)



మరిపెడలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్

*ఏడు మండలాలు.. రెండు మున్సిపాలిటీలతో విస్తరించిన డోర్నకల్ నియోజకవర్గం ప్రగతిపథంలో దూసుకెళ్తున్నది. 2009 నుంచి ఈ స్థానాన్ని ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించగా టీడీపీ నుంచి సత్యవతిరాథోడ్ గెలుపొంది టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. 2014లో కాంగ్రెస్ నుంచి బరిలో దిగిన రెడ్యానాయక్ టీఆర్ఎస్ అభ్యర్థి సత్యవతిరాథోడ్‌పై విజయం సాధించి, సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఆ పార్టీలో చేరారు. 2018లో సైతం ఆయన గులాబీ జెండా ఎగురవేశారు. తాజా ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ తరఫున పోటీకి దిగారు.*

# తండాలకు తారు రోడ్లు

### ప్రగతిపథంలో దూసుకెళ్తున్న డోర్నకల్.. ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కే ప్రజల మద్దతు

డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధికి కేరాఫ్‌గా మారింది. వాగులపై ఆనకట్టలు, చెక్ డ్యాంలు, ఉపకాల్వల నిర్మాణంతో సాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా దూరమయ్యాయి. జిల్లా కేంద్రమైన మహబూబాబాద్‌కు వెళ్లేందుకు ప్రతి మండల కేంద్రం నుంచి డబుల్ రోడ్డు నిర్మించారు. మరిపెడలో సుమారు రూ.20 కోట్లతో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతుండగా, ఇటీవల సీఎం కేసీఆర్ మరో రూ.25 కోట్లు కేటాయించారు. రూ.3 కోట్లతో అత్యాధునిక హంగులతో నిర్మించిన ఇండోర్ స్టేడియం జాతీయ స్థాయి క్రీడా పోటీలకు వేదికగా మారింది. డోర్నకల్‌లో సుమారు రూ.45 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

... కన్నెబోయిన రాజు

### మూడు వాగులు.. 24 చెక్ డ్యాంలు..

నర్సింహులపేట మండలం మీదుగా చిన్నగూడూరు, మరిపెడ నుంచి ఆకేరు వాగు, దంతాలపల్లి మండలంలో పాలేరు, డోర్నకల్ మండలంలో మున్నేరు వాగు ప్రవహిస్తున్నాయి. వీటిపై నిర్మించిన చెక్‌డ్యాంలతో సాగునీరు పుష్కలంగా అందుతున్నది. రూ.28 కోట్లతో ఆకేరు వాగుపై కొమ్ములవంచ, ఉగ్గంపల్లిలో రెండు ఆనకట్టలు, 10 చెక్‌డ్యాంలు నిర్మించారు. రూ.25 కోట్లతో పాలేరు వాగుపై పెద్దముప్పారం శివారులో ఆనకట్ట, 10 చెక్ డ్యాంల నిర్మాణాన్ని చేపట్టారు. రూ.11 కోట్లతో మున్నేరు వాగుపై 4 చెక్ డ్యాంలను నిర్మించారు. మొత్తం 24 చెక్ డ్యాంలతో వాగులకు ఇరువైపులా సుమారు 10 వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నది.



### తళుక్కుమంటున్న తారు రోడ్లు

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, తండాలకు రూ.2,500 కోట్లతో సుమారు 500 కిలోమీటర్ల మేర తారు రోడ్లు వేశారు. రూ.290 కోట్లతో 35 కిలోమీటర్ల మేర అంతర్గత, సీసీ రోడ్లు ఏర్పాటు చేశారు.

### 2,366 డబుల్ బెడ్ రూం ఇండ్లు

నియోజకవర్గానికి ఇప్పటివరకు 2,366 డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరయ్యాయి. వీటిలో కొన్నింటి నిర్మాణం పూర్తికాగా, మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయి. దంతాలపల్లి, మరిపెడ, నర్సింహులపేట మండలాల్లో పూర్తయిన ఇండ్లను లబ్ధిదారులకు అందజేశారు.

### 30 హెల్త్ సెంటర్ల నిర్మాణం

ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేయడం, కేసీఆర్ కిట్లు, బాలింతలకు రూ.12 వేల చొప్పున అందిస్తుండడంతో ప్రసవాల సంఖ్య పెరిగింది. నియోజకవర్గంలో సుమారు రూ.6 కోట్లతో కొత్తగా 30 హెల్త్ సెంటర్లను (పల్లె దవాఖానలు) చేపట్టి, వైద్యులను నియమించారు.

### ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు

నియోజకవర్గంలో 755 కిలోమీటర్ల మేర పైపులైను ఏర్పాటు చేసి, 456 ఆవాసాలకు తాగునీరు అందిస్తున్నది ప్రభుత్వం.గ్రామాలు, తండాల్లో ప్రతి రోజూ.. మండల, పట్టణ కేంద్రాల్లో రోజు విడిచి రోజు తాగు నీరు అందుతున్నది.



నర్సింహులపేట నుంచి పడమటి గూడెం వరకు వేసిన తారు రోడ్డు

పెండ్లిండ్లకు ఆభరణాల సంగతి అటుంచి, కనీసం తాళిబొట్టు సైతం కొనలేక సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. పదేండ్ల క్రితం ప్రపంచ మార్కెట్లో బంగారం ధర ఎంత ఉందో ఇప్పుడూ అంతే ఉన్నది. కానీ ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ, గత కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్వాకంతో పుత్తడి ధర గత 12 ఏండ్లలో రెట్టింపయ్యి, సాధారణ ప్రజలకు అందకుండా పోయింది. ఎడాపెడా సుంకాలు, సెస్‌లు వేసి నిత్యావసరాలతో పాటే పుత్తడి ధరనూ కేంద్రం అమాంతం పెంచేసింది. అంతర్జాతీయ మార్కెట్లో 2011 ఆగస్టులో ఔన్సు బంగారం ధర 1,896 డాలర్లు. తాజాగా మరో 5 శాతం అధికంగా 1,983 డాలర్లకు చేరింది.



# పుత్తడి పాపం కేంద్రానిదే

### తులం ధరలో రూ.10 వేలు కేంద్రం ఖజానాకే

మనదేశంలో ప్రజలు ఇప్పుడు పుత్తడిని 125 శాతం ఎక్కువ ధరకు కొనాల్సిన పరిస్థితికి కేంద్ర ప్రభుత్వాలు తీసుకొచ్చాయి. ఆర్బీఐ గోల్డ్‌బాండ్లను ప్రామాణికంగా తీసుకునే ఇండియన్ బులియన్ జ్యువెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) తులం పసిడి సగటు ధర 2011లో రూ.27,200. ఇప్పుడది రూ.61,000. ప్రపంచ మార్కెట్లో, ఇక్కడ ఉన్న ధరల వ్యత్యాసాన్ని అవకాశంగా తీసుకుని స్మగ్లర్లు దేశంలోకి విచ్చలవిడిగా బంగారాన్ని తీసుకొస్తున్నా కేంద్రం చోద్యం చూస్తున్నది. ఎటువంటి అంతర్జాతీయ పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లు సంకల్పిస్తే ఇప్పటికిప్పుడే దేశంలో బంగారం ధరను దాదాపు రూ.10,000 వరకూ తగ్గించగలరు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టగలిగే ప్రభుత్వమైతే మరో రూ.22,000 పైగా ధర తగ్గే అవకాశం ఉన్నది.

**పుత్తడి భారమయ్యిందిలా**

| సంవత్సరం | అంతర్జాతీయ ధర (ఔన్సు) | దేశీయ ధర (తులం) | పన్నులు | రూపాయి విలువ |
|---|---|---|---|---|
| 2011 ఆగస్టు | 1,896 డాలర్లు | రూ.27,200 | 2 శాతం | 46.62 |
| 2023 నవంబర్ | 1,983 డాలర్లు | రూ.61,100 | 18.5 శాతం | 83.25 |

### రూపాయిని చిదిమేసి, పుత్తడిని పెంచేశారు

సాధారణంగా ఏ దేశంలోనైనా అంతర్జాతీయ ఆటుపోట్ల భారం ప్రజలపై పడకుండా ధరల అదుపు, సుంకాల్లో రాయితీలు తదితర ఊరట చర్యల్ని ప్రభుత్వాలు తీసుకున్నప్పుడు ద్రవ్యలోటు, కరెంటు ఖాతాలోటు గతి తప్పడం సహజం. కానీ, గత బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాయితీలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌లతో ఏ ధరల్లోనూ ఊరట కల్పించలేకపోగా ద్రవ్యోల్బణం, ద్రవ్యలోటు, కరెంటు ఖాతా లోటును పెంచుకుంటూ పోయాయి. ఫలితంగా దేశీ కరెన్సీ రూపాయి అట్టడుగు స్థాయికి పడిపోయింది. 2011లో ప్రపంచ మార్కెట్లో ఔన్సు ధర 1,896 డాలర్లు, దేశీయంగా ధర రూ. 27,200 ఉన్న సమయంలో డాలరు మారకంలో రూపాయి విలువ 46.62. ఇప్పుడది 83.25. అంటే అప్పటి ధర కంటే 78.67 శాతం అధికం.

### పన్నులతో పీడించారు

కాంగ్రెస్ 2012లో పసిడిపై దిగుమతి సుంకాల్ని పలు దఫాలుగా పెంచేస్తే, అటు తర్వాత వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఈ పన్నుల్ని మరింతగా ఎగదోసింది. దిగుమతి సుంకాలకు తోడు జీఎస్టీ, సెస్‌లనీ ఇంకొన్ని వడ్డించింది. 2011లో పుత్తడిపై దిగుమతి సుంకం 2 శాతంకాగా, దీనిని అప్పటి ఆర్థిక మంత్రి చిదంబరం 8 శాతానికి తీసుకుపోతే ఇప్పటి సీతారామన్ 12.5కు పెంచేశారు. ఆగ్రిఇన్‌ఫ్రా సెస్ పేరుతో మరో 2.5 శాతం వేశారు. గత ఏడాది దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గించి, సెస్‌ను 5 శాతానికి పెంచినా, సుంకాలు, సెస్‌లు యథాతథం. ఇటీవల జీఎస్టీ పేరుతో మరో 3 శాతం అదనం. దీంతో పసిడిపై సుంకాలు, సెస్‌లు కలిపి 18 శాతానికి చేరింది. బంగారం దిగుమతైన తర్వాత తొలుత సుంకం కలిపి, దీనిపై సెస్ వసూలు చేస్తారు. ఈ రెండింటినీ కలిపితే వచ్చే ధరపై జీఎస్టీ వేస్తారు. ఈ ప్రక్రియ ఫలితంగా ఇతర దేశాలకంటే భారత్‌లో ప్రజలు 18.5 శాతం పన్నులు అదనంగా చెల్లించాల్సి వస్తుంది. ప్రస్తుతం 10 గ్రాముల ధర రూ.61,000 ఉండగా, ఇందులో రూ.10,000కుపైగా సుంకాలే, అవి కూడా కేంద్రంలోని కాంగ్రెస్, బీజేపీ వడ్డించినవే.



## మెట్రోతో తిప్పలు తప్పినయ్

తెలంగాణ ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ ఎంతో దూరదృష్టితో హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతున్నారు. అందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రధానంగా మెట్రో రైల్ అందుబాటులోకి రావడంతో ట్రాఫిక్ తిప్పలు తప్పినయ్. ఒకప్పుడు ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వెళ్లాలంటే గంటలు పట్టేది. ప్రస్తుతం 30 నిమిషాల్లోనే చేరుకుంటున్నాం. నగరంలో అత్యంత రద్దీగా ఉండే ఎల్బీనగర్, ఇందిరాపార్క్ నుంచి వీఎస్టీ ఫ్లై ఓవర్, హైటెక్‌సిటీ లాంటి అనేక ప్రాంతాల్లో రోడ్లు, ఫ్లైఓవర్ల నిర్మాణాలతో నిమిషాల వ్యవధిలో గమ్యస్థానాలకు చేరుకుంటున్నాం.

- ప్రభుగుప్తా, కంటోన్మెంట్ - సికింద్రాబాద్